https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 07

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం / ఆగస్టు 28/ 2022

https://vijayamdaily.com





## గోదావరి తీరంలో... రెచ్చిపోతున్న
# ఇసుకాసురులు

- చింతిర్యాల ర్యాంపులో అడ్డగోలు తవ్వకాలు...
- ఇసుక మాఫియాకు కొమ్ముకాస్తున్న గులాబీ దండు...
- జీరో దందాకు ఆ ప్రజా ప్రతినిదే అండా దండా...
- అంతా అక్రమమే అయినా అధికారులకు సక్రమమే...
- మామూళ్ల మత్తులో టిఎస్ఎండిసి అధికారులు...
- ఆగని అక్రమ రవాణా చక్రం తిప్పుతున్న ఓ ప్రజాప్రతినిధి...

**మణుగూరు/ అశ్వాపురం (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలంలోని చింతిర్యాల సొసైటీ ఇసుక ర్యాంపుల్లో అక్రమ దందా యదేచ్చగా సాగుతుంది. రాత్రి పగలు అనే తేడా లేకుండా అక్రమ ఇసుక తవ్వకాలను అక్రమార్కులు కొనసాగించి ఇసుక రవాణాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక విధానానికి కల్పించిన వెసులుబాటు అక్రమార్కుల దోపిడీకి రాచమార్గం చూపింది. ఇసుక వ్యాపారం రాజకీయ నేతలకు వరంగా మారింది. గిరిజన ర్యాంప్‌పై

- మిగతా 2లో

## శ్రీవారి సేవలో మంత్రి అజయ్

- కుటుంబ సమేతంగాశ్రీవారి సేవలో మంత్రి అజయ్
- కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి పువ్వాడ అజయ్

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 27(విజయంన్యూస్):** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఐటీవల తన కుమారుని



వివాహమైన సందర్భంగా శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు వేదపండితులు ఆశీర్వచనం అందించగా, టీటీడీ ఆలయ అధికారులు స్వామివారి తీర్ధప్రసాదాలను, పట్టువస్త్రాలను అందజేశారు. అనంతరం మంత్రి అజయ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలు ప్రగతి పథంలో నడవాలని ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల్లో కీలక బూమిక పోషిస్తారని ఆయన నాయకత్వాన్ని యావత్ భారత్ కోరుకుంటున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశవ్యాప్తంగా అమలవ్వాలని సహజ వనరులతో తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధి చేశారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు.

## జార్ఖండ్ ప్రభుత్వాన్ని కూల్చాలనుకోవడం..
# అప్రజాస్వామికం



- బిజెపి పాలనలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం
- రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బిజెపి
- మత ఘర్షణలు సృష్టించి ప్రశాంత వాతావరణం చెడగొట్టాలని చూస్తున్న మతోన్మాదులు
- సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ఖమ్మంప్రతినిధి,మధిర, ఆగస్టు 27 (విజయంన్యూస్):** రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన జార్ఖండ్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కుట్రపూరితంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ కేంద్రంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యానికి బిజెపి పాలనలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. గిరిజన నాయకుడు సీఎం స్థాయికి ఎదగడానికి

- మిగతా 2లో



## గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

### భక్తులకు సూచించిన పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్

**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 27(విజయంన్యూస్):** గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 31 నుండి గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్లాలని పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గణేశ్ నిమజ్జనాలకు

- మిగతా 2లో

Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవీ , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున్న మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రెజ్యూమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టివి తెలుగు న్యూస్ చానల్

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్దంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

# గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి ఆటంకాలు కలగకుండా సరిపడా క్రేన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే లైట్లు, అగ్నిప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకొవాలని, అదేవిధంగా నిమజ్జనం చేసే సమయం, నిమజ్జనం మార్గాలపై పూర్తి సమాచారంపై స్దానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐలకు అవగాహన వుండాలని సూచించారు. గణేష్ విగ్రహాల వద్ద స్టాటిక్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సున్నితమైన ప్రదేశాలలో పికెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్సెస్ విధిగా పెట్రోలింగ్ చేస్తారని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ముఖ్యమైన కార్యక్రమాలు మరియు ప్రత్యేక పూజల సమయంలో అదనపు పోలీస్ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకొవాలని పోలీస్ అధికారులకు సూచించారు.మండపాలకు వచ్చే జనాలను/ వాహనాలను కూడా క్రమపద్ధతిలో వుండేలా సిబ్బంది నియంత్రించాలని, అనుమానిత ట్రబుల్ మోంగర్స్ మరియు ఈవ్ టీజర్‌లపై కూడా నిఘా పెట్టాలని సూచించారు. గణేష్ విగ్రహాల భద్రత మరియు లా%డ%ఆర్డర్ సమస్య లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకొవాలని పోలీస్ అధికారులు సూచించారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటరీ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. టీఎస్ఎల్పీఆర్బీ, జేఎన్టీయుహెచ్ ఆధ్వర్యంలో రేపు (ఆదివారం ఆగస్టు 28 తేదీన) జరగనున్న కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాత పరీక్షకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా,పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల బయట పరిసరాలలో మాత్రమే బందోబస్తు నిర్వహించాలని సూచించారు. 144 సెక్షన్ అమల్లో వున్నందున పరిక్ష కేంద్రాల పరిసరాలలోని 500 మీటర్ల పరిధిలో ఏలాంటి ర్యాలీలు , సభలు,సమావేశం నిర్వహించరాదని సూచించారు. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ..క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్ , పోక్సో , ఎస్సీ ఎస్టీ ,చైల్డ్ కేసులపై పోలీస్ అధికారులు ప్రత్యేక చోరవ తీసుకొని అయ కేసుల్లో పెండింగ్ లేకుండా మరింత పురోగతి సాధించాలని అన్నారు. ప్రధానంగా కేసుల దర్యాప్తుల్లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించడం వల్ల నేరస్థులకు సకాలంలో శిక్ష పడి నేరాలుఅదుపులో ఉంటాయని అన్నారు. నేర నిరూపణలో సాంకేతికను సమర్ధ వంతంగా వాడుకుంటూ..నేర నిరూపణకు అవసరమైన భౌతిక సాక్ష్యాలను, అధారలను సేకరించడం, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ ద్వారా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సమన్వయం చేసుకుంటూ.. సాక్ష్యాలను సకాలంలో న్యాయస్థానంలో ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడేలా చేయాలని సూచించారు.

# గోదావరి తీరంలో రెచ్చిపోతున్న ఇసుకాసురులు....

(మొదటి పేజీ తరువాయి)

కన్నేసిన ఓ ప్రజా ప్రతినిధి తనకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ర్యాంపు వ్యవహారాలనుచక్కబెడుతున్నాట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కూలీలతో తవ్వకాలు జరిపితే ఆలస్యం అవుతుందని అని,యంత్రాలతో నదీ గర్భాన్ని చి లుస్తూ ఇసుకను తోడేస్తూ గోదారమ్మకు తీరని కన్నీరు మిగులుస్తున్నారు. టన్నుల కొద్దీ ఇసుకను భారీగా డంపు చేసి ఇతర ప్రాంతాలకు రాత్రివేళలో తరలించి జీరో దందాను యదేచ్చగా సాగిస్తున్నాడు. ర్యాంపులో ఇసుక అక్రమాలకు అడ్డువదుపు లేకుండా పోతుంది. గిరిజనుల కేటాయించిన రాంపులు కొంతమంది అక్రమార్కులు పాగా వేసి నీకో రోజు నాకు ఓ రోజు అంటూ వంతులవారిగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తూ ఇసుకాసురులు చేలరేగిపోతున్నారు. అధికార పార్టీకి చెందిన చోటామోటా నేతలు అంతా ఈ ర్యాంపులో సబ్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అందిన కాడికి ముడుపులు దండుకొని ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. జీరో దందా వెనుక రాజకీయ నేతల హస్తం బహాటంగానే ఉందనే విమర్శల సైతం వెలువెత్తుతున్నాయి. ర్యాంపు వ్యవహారాలలో మండలానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి బహిరంగంగానే చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో ఇసుక మాఫియా తుఫానుల విరుచుకుపడుతున్నట్లు ప్రజలు ఆందోళన లు వ్యక్తం చేస్తున్నారు. భారీ స్థాయిలో అక్రమ నిలువలు పెట్టి దూర ప్రాంతాలకు నెంబర్ ప్లేట్ లేని లారీల ద్వారా రవాణా సాగిస్తూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. ఈ దందాలో కొందరు అధికారులు అధికార పార్టీకి చెందిన పలుకుబడి నేతల అండదండలతో ఇసుక అక్రమ వ్యాపారాలు సాఫీగా సాగుతున్నాయి. పట్టించుకోవలసిన అధికార యంత్రాంగం మాత్రం ఎక్కడా కూడా అక్రమార్కులపై చర్యలు చేపట్టిన దాఖలాలు మచ్చుకైనా కనిపించడం లేదు ఇసుక ర్యాంపులలో పరిమితికి మించి ఇసుకను తవ్వి జీరో దందాతో అక్రమార్కులు దందాను సాగిస్తున్న అధికారులకు ఎవరు మామూలు వారికి వెళుతుండడంతో అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందంగా కొనసాగుతుంది. ఇదేంటని ప్రశ్నించిన వారిపై ఇసుక మాఫియా జూలం ప్రదర్శిస్తుంది. ర్యాంపు వ్యవహారాలను దగ్గర నుండి పర్యవేక్షించి పరిశీలించాల్సిన టిఎస్ఎండిసి అధికారులు పత్తా లేకుండా తమ పాత్రను పోషిస్తున్నట్లు వినికిడి. దీంతో ఇసుక మాఫియా మరింతగా చెలరేగిపోతుంది. కొంతమంది ప్రజాప్రతినిధులు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని ధోరణితో అధికారాన్ని అడ్డుపెట్టుకొని దందాను కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అయితే నిత్యం ర్యాంపు నుండి రాత్రివేళలో వందల లారీలలో ఇసుక తరలిపోతుంటే మెగా విభాగం మాత్రం నిద్రపోవడం విశేషం. దాచుకో దోచుకో అంటూ సాగుతున్న అక్రమ ఇసుక ను తోడేస్తూ అక్రమార్కులు కోట్ల సంపదను పోగు చేసుకుంటున్నారు ఎదురు తిరిగిన వారిని క్వారీలలోనే కతం చేస్తాం అడ్డు వస్తే లారీ టైర్లతో అడ్డంగా తొక్కేస్తామంటూ సవాల్ విసురుతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో లభ్యమయ్యే ఖనిజ సంపద ఎల్లలు దాటుతున్న చట్టం చుట్టం ఉన్న అధికారులకు కళ్ళకు గంతలు కట్టి అక్రమార్కులు రవాణా సాగిస్తున్న కట్టడి చేయాల్సిన అధికారులు నిద్రావస్థలో మునిగి తేలుతున్నట్లు విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. గిరిజన కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉండాల్సిన చట్టాలను బేఖాతార్ చేస్తూ అక్రమార్కులు చెలరేగిపోతుండంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్రావస్థ నుండి మేల్కొని చింతిర్యాల ఇసుక ర్యాంపు లో జరుగుతున్న అక్రమాలను అరికట్టి ఆ ప్రజాప్రతినిధి అక్రమ దందాకు కళ్లెం వేయాలని ప్రజలు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# జార్ఖండ్ ప్రభుత్వాన్ని కూల్చాలనుకోవడం.. అప్రజాస్వామికం

(మొదటి పేజీ తరువాయి)

చాలా కష్టపడాల్సి వస్తుందని ఆ విధంగా కష్టపడి అధికారంలోకి వచ్చిన జారండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ ప్రభుత్వాన్ని కూల్చడానికి ఆ ముఖ్యమంత్రి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని చూడటం అత్యంత బాధాకరమని, ఇది సమాజానికి మంచిది కాదని పేర్కొన్నారు.

81 మంది ఎమ్మెల్యేలు ఉన్న జార్ఖండ్ రాష్ట్రంలో కేవలం 26 మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉన్న బిజెపి అక్కడ ఉన్న సంకీర్ణ ప్రభుత్వాన్ని కుట్రపూరితంగా కూల్చివేసే కార్యక్రమానికి సిద్ధమవడం దుర్మార్గం అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి ప్రత్యేక రాష్ట్రంగా జార?ండ్ ను ఏర్పాటు చేసుకుని పరిపాలన సాగిస్తున్న గిరిజన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు రాజ్యాంగ సంస్థలను వాళ్లు దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. ఒక జార్ఖండ్‌లోనే కాకుండా బిజెపేతర ప్రభుత్వాలు ఉన్న ప్రతి రాష్ట్రంపైన ఇదేవిధంగా ఒత్తిడి పెంచుతూ రాజ్యాంగ సంస్థలను వాడుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడటం ప్రజాస్వామ్యానికి, సమాజానికి మంచిది కాదని పేర్కొన్నారు. శాంతియుతంగా ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాల్లో మత ఘర్షణలు సృష్టించి, భావోద్వేగాలని రెచ్చగొట్టి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వారే అధికారంలో ఉండాలని విచ్ఛిన్నకర శక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు. తెలంగాణలో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టడానికి బిజెపి కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాజధాని హైదరాబాదులో ఒక్కసారి అశాంతి వాతావరణం ఏర్పడడానికి వారే కారణమని వివరించారు. మత ఘర్షణలు సృష్టించి ప్రజాస్వామ్యానికి, లౌకికవాదానికి ,దేశ సమైక్యత, సమగ్రతకు విఘాతం కలిగించాలని దుర్మార్గంగా వ్యవహరిస్తున్న మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులు చేస్తున్న ప్రయత్నాలను ప్రగతిశీల వాదులు, ప్రజాస్వామిక వాదులు, లౌకికవాదులు తిప్పికొట్టాలని కోరారు. దేశంలో ఫెడరల్ స్ఫూర్తి లేకుండా బిజెపి చేస్తున్న పరిపాలన ప్రమాదకరమైన సంకేతాలు ఇస్తున్నదని తెలిపారు.



### ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి లేఖ

వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మధిర నియోజకవర్గం లో పారిశ్రామికీకరణ



జరిగితే మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మధిర మండలం ఎండపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సేకరించి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌గా చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. మధుర నియోజకవర్గంలో చదువుకున్న రైతు కుటుంబాల పిల్లలు చిన్నపిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. దళిత బంధు కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్న వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో విత్తన అభివృద్ధి సంబంధించిన పరిశ్రమల ఏర్పాటుకు తాను కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయమై లేఖ రాశానని వెల్లడించారు. వృద్ధాప్యంలో ఉన్న వారిని ఆదుకోవడానికి పింఛన్లు అందజేయడం ప్రభుత్వ సామాజిక బాధ్యత అన్నారు.

విలేకర్లు కావలెను
విజయం అక్షర సమరానికి నాంది..
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న విజయం దిన పత్రికలో పనిచేసేందుకు మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి. యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్. అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్, ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం నేలకొండపల్లి, రఘునాధపాలెం, కొణిజర్ల, మధిర, చింతకాని, బోనకల్, ముదిగొండ, ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# యూత్ జోడో - బూత్ జోడో కార్యక్రమం జిల్లాలో విజయవంతం చేయండి

- జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి రమేష్ బాబు
- ఖమ్మంలో కరపత్రాలు,వాల్ పోస్టర్లను అవిష్కరించిన రమేష్

**ఖమ్మం, ఆగస్టు 27(విజయంన్యూస్):** ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో శనివారం ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం యూత్ జోడో – బూత్ జోడో అని వారు తెలిపారు. ఇందుకోసం విత్ ఐవైసీ లో నూతనంగ కొత్త ఆప్షన్ తెచ్చారు అని వారు తెలిపారు. ప్రతి బూత్ నుండి 5 సభ్యులు బూత్ కమిటీగా ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు యువజన కాంగ్రెస్ పూర్తి స్థాయిలో కష్టపడి పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఖమ్మం జిల్లాలో 5 అసెంబ్లీ పరిధిలో యువజన కాంగ్రెస్ కమిటీల పని తీరు భవిష్యత్ ప్రణాళిక పై రివ్యూ చేశారు. పదవులు పొంది ఇంట్లో కుర్చుంటే కుదరదు అని అన్నారు. పనిచేయని వారిని పదవుల నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించి పని చేసే వారికి పదవులు ఇస్తామన్నారు. అలాగే ఈ నెల 28 తేదీన మునుగోడులో జరగబోయే స్టేట్ ఎక్స్టెండెడ్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో జిల్లా కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ కార్యవర్గం, మండల కార్యవర్గం



పాల్గొన్నాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బానోత్ సైదేశ్వరావు,బిచ్చాల అన్వేష్, బోజ్జెడ్ల రాహుల్, పాలేరు,మధిర, సత్తుపల్లి, వైరా అసెంబ్లీలు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లం మహేష్ యాదవ్, నవీన్ రెడ్డి,మళోత్ హుస్సేన్,పమ్మి అశోక్, వైరా ఉపాధ్యక్షులు దారవత్ వినోద్, ఖమ్మం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొండూరి హృదయ్ కిరణ్, మధిర అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రాజీవ్ గాంధీ, వైరా అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రాజేష్ నాయక్, ఖమ్మం రూరల్,నెలకొండపల్లి, కూసుమంచి, కారేపల్లి,కొనిజెర్ల,తల్లడ,కల్లురు, పెనుబల్లి మండలాల కో ఆర్డినేటర్ కోటి రమణ, కుక్కల నరేష్,గుగులోత్ హర్ష నాయక్, వీరబాబు, వినుకొండ రాంబాబు, కటిక కిరణ్, బానోత్ వంశి,గుగులోత్ అశోక్, కేళోత్ సురేష్, పేరం యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో అర్హులకు పెన్షన్లు మంజూరు చెయ్యాలి

### విలేకర్ల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నేతలు

**నేలకొండపల్లి, ఆగస్టు 27(విజయంన్యూస్):** నేలకొండపల్లి మండలం లోని అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లోపాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు మాట్లాడుతు అర్హత ఉన్న వారికి కాకుండా టిఆర్ఎస్ పార్టీ వాళ్లు చెప్పిన అనర్హులకు పెన్షన్ మంజూరు చేశారని ఆయన అన్నారు. అదే విధంగా అర్హత ఉన్న వారికి కాకుండా టిఆర్ఎస్ పార్టీ వాళ్లు చెప్పిన అర్హత లేని వారికి కూడా పెన్షన్ ఇచ్చారన్నారు. వెంటనే అర్హత ఉన్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఆసరా పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రతి ఒక్క అర్హత గల పేద కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ లను వెంటనే మంజూరు చెయ్యగలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నాగరాజు ,పగిడి కత్తుల సుదర్శన్ తదితరులు హాజరయ్యారు.

# పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలి

### స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో జ్యూట్ బ్యాగులను పంపిణీ చేసిన -మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం, ఆగస్టు 27(విజయంన్యూస్):** పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలని తగిన జాగ్రత్తలను పాటించి పర్యావరణాన్ని కాపాడాలని ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. నగరంలోని స్మార్ట్ కిడ్జ్






పాఠశాల యాజమాన్యం ఆ పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా జ్యూట్ బ్యాగులను పాఠశాల పేరిట తయారు చేయించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మేయర్ పునుకొల్లు నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, 55,56 డివిజన్ కార్పొరేటర్లు మోతారపు శ్రావణి సుధాకర్ మరియు పైడిపల్లి సత్యనారాయణ రోహిణి లతో కలిసి విద్యార్థుల తల్లిదండ్రులకు జ్యూట్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ స్మార్ట్ కిడ్జ్ పాఠశాల యాజమాన్యం మంచి ఆలోచనతో “పర్యావరణ పరిరక్షణ” కోసం ప్లాస్టిక్ కవర్లను నిషేధించి జ్యూట్ బ్యాగులను విద్యార్థులకు తల్లిదండ్రులకు అందజేయడం శుభపరిణామం అని, ఇదే ఆలోచనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని,ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల తీవ్రమైన నష్టం జరుగుతుందని, ప్లాస్టిక్ భూమిలో కరగకపోవటం వల్ల మృత్తికలో లోపాలు ఏర్పడుతున్నాయని, అలాంటి పరిస్థితుల్లో భూమిలో మంచి పంటలు పడటానికి అవకాశాలు లేవని, ప్లాస్టిక్ వాడకం వల్ల భూమి మీద వ్యర్థాలు పెరిగిపోతున్నాయని తద్వారా మట్టి కాలుష్యం నీటి కాలుష్యం,వివిధ రూపాల్లో ప్రభావం చూపుతున్నాయని,విద్యార్థులు పర్యావరణంపై అవగాహన కలిగి ఉండి దాన్ని కాపాడాల్సిన బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు.పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని, దీనిలో భాగంగానే తమ పాఠశాల తరఫునుండి “జూట్” బ్యాగులను తయారు చేయించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా 55వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్ లిపైడిపల్లి సత్యనారాయణ రోహిణి మరియు పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజాసింగ్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

### పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ షోయబ్



**కూసుమంచి ఆగస్టు 27(విజయం న్యూస్):** ప్రపంచానికి శాంతిని ప్రబోధించిన మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్ శాసనసభ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ షోయబ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతిని బోధించారని, అటువంటి మహెూన్నత ప్రవక్తపై ఎమ్మెల్యే రాజాసింగ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరమని, ఎమ్మెల్యే రాజాసింగ్ శాసనసభ సభ్యత్వాన్ని వెంటనే రద్దుచేసి, జీవితంలో మరోసారి ఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని నిదర్శనమని, కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలకు ప్రజల మధ్య వైశ్యామ్యాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన అన్నారు.

# పేదలకు ఆపన్నహస్తం ఆసరా

### - ఎమ్మెల్యే భట్టి విక్రమార్క

**ఎర్రుపాలెం,ఆగస్టు 27(విజయం న్యూస్):** ఆర్థికంగా వెనుకబడిన పేదవారికి, వయసుపైబడిన వృద్దులకు, వితం తువులకు,ఒంటరి మహిళలకు వారి కుటుంబాలలో ఆర్థిక వెసులుబాటు కలిగించి ఆపన్నహస్తంలా ఆసరా పెన్షన్లు నిలుస్తాయని మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క అన్నారు. మండల కేంద్రంలోగల రైతువేదికలో అర్హులైన 2166 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులను శనివారంనాడు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక కారణాలవలన అర్హులై ఉండి రాలేని వారికి కూడా త్వరలో మరల మంజూరికి కృషి చేస్తామన్నారు. నెల నెలా ప్రభుత్వం



అందిస్తున్న పెన్షన్ డబ్బులను వృధా ఖర్చులకు కాకుండా కుటుంబ అవసరాల నిమిత్తం వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకొని యుండి పెన్షన్ మంజూరు కానీ వారికి సర్పంచులు చొరవ తీసుకొని ప్రతి గ్రామం నుండి ఆన్లైన్ చేయించాలని సూచించారు.

# నూతన ఎస్.ఐ. సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు...

**బూర్గంపహాడ్, ఆగస్టు 27(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పాడు మండల కేంద్రానికి ఆల్లపల్లి నుంచి బదిలీపై నూతనంగా వచ్చిన ఎస్.ఐ. పి సంతోష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బూర్గంపహాడ్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ప్రతినిధులు. ఈ సందర్భంగా ఎస్.ఐ. సంతోష్ కుమార్ కి ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుందూరు శ్రీనివాసరెడ్డి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి మండలానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడటంలో మీడియా పాత్ర ఎంతో ఉంటుందని, మీడియాకు పోలీస్



నుంచి ఎప్పుడు పూర్తి సహకారం ఉంటుందని మండలంలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడటంలో మీడియా ప్రతినిధులు కూడా పోలీసు వారికి సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,మహేష్ రెడ్డి ,కోట రమేష్,పాలెం రాజశేఖర్ రెడ్డి, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

## నందిగామ నిర్మల కుమారికి డాక్టరేట్ డిగ్రీ

**ఖమ్మం,ఆగస్టు 27(విజయంన్యూస్):** ఖమ్మం నగరానికి చెందిన నందిగామ నిర్మల కుమారికి ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసింది. ప్రొఫెసర్ మసన చెన్నప్ప పర్యవేక్షణలో "ఖమ్మం జిల్లా ఆధునిక కవిత్వం:ఒక పరిశీలన అనే అంశం మీద సిద్ధాంత గ్రంథం రాశారు. ఈ పరిశోధన లో ఆమె ఖమ్మం కేంద్రంగా విరాజిల్లిన వందేళ్ల సాహిత్య సాంస్కృతిక చరిత్రను పరిశీలించారు. పూర్వ కవుల పరిశీలిన తో బాటు జిల్లా ఆవిర్భావం నుండి నేడు ఆధునిక కవిత్వం రాస్తున్న ఆధునిక కవుల దాకా వారి ప్రాపంచిక దృక్పథం



తోబాటు వివిధ చారిత్రక దశల్లో పెల్లుబికిన పలు సామాజిక ఉద్యమాల ప్రతిఫలన వారి సాహిత్య విస్తృతి పరిధి ఎలా విస్తరించిందో ఈ సిద్ధాంత గ్రంథంలో ఆమె విషదీకరించారు. కోదాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న నిర్మల కుమారి దాదాపు ఇరవై కి పైగా అంతర్జాతీయ ముప్పైకి పైగా జాతీయ సదస్సులలలో పత్ర సమర్పణ చేశారు.అనేక సంకలనాల లో ఆమె పరిశోధనా పత్రాలు ప్రచురించి బడ్డాయి.

## గుండెపోటుతో హోంగార్డు రాజరావు హఠాన్మరణం

### రాజారావు కుటుంబాన్ని పరామర్శించిన సీపీ

**ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్:** పోలీస్ కమిషనర్ కార్యాలయంలో హోంగార్డు గా విధులు నిర్వహిస్తున్న తుడుము రాజారావు (47) శనివారం ఉదయం విధులకు హాజరైయ్యేందుకు సిద్ధం అవుతున్న సమయంలో ఆకస్మికంగా వచ్చిన గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి



తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవవీకరించారు.పోలీస్ క్వార్టర్స్ లో వున్న మృతదేహాన్ని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అంత్యక్రియ ఏర్పాట్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.మృతుడు రాజారావు స్వగ్రామం బోనకల్లు మండలం రావినూతల కావడంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు అంబులెన్స్ లో తరలించారు. అందరితో ఆప్యాయంగా వుండే మంచి సహచరుని కోల్పోయామని, రాజారావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధిస్తూ, ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తోటి హోంగార్డులూ,పోలీస్ అసోసియేషన్ ,హోంగార్డు అసోసియేషన్,మినిస్ట్రీయల్ స్టాఫ్, పోలీస్ సిబ్బంది తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఆర్ ఎడిషన్ డిసిపి కుమారస్వామి , ఎ సి పి ఎస్ బి ప్రసన్నకుమార్, ఏవో అక్తరునీసాబేగం, సిఐ సత్యనారాయణ రెడ్డి, ఉదయ్ కుమార్, ఆర్ ఐ లు, శ్రీశైలం, రవి, శ్రీనివాస్ , తిరుపతి, పోలీస్ అసోసియేషన్ వేంకటేశ్వర్లు, జానిమియా, ఆర్ఎస్ఐ నాగుల్ మీరా,హోంగార్డు అసోసియేషన్ సుధాకర్ ,రవి,బంక శ్రీను,నీరాజ,విజయకుమార్ ,శ్రీను,రహీమ్,హోంగార్డులు పాల్గొని పాల్గొని నివాళులు అర్పించారు.

## చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**తల్లాడ ఆగస్టు 27 విజయం న్యూస్:** తల్లాడ మండలం మల్లారం గ్రామంలో నిర్మిస్తున్న నూతన చర్చి నిర్మాణానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య యాభై వేలు ఆర్థిక సహాయం అందించారు.తల్లాడ మండల రైతు



సమన్వయ సమితి మండల అధ్యక్షులు,పార్టీ తల్లాడ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్ సమక్షంలో నగదు రూపంలో అందజేశారు.విరాళం అందజేసిన ఎమ్మెల్యే సండ్రాకు విరాళాన్ని ఇప్పించడానికి కృషి చేసిన వెంకట్ లాల్ కి చర్చి సంఘ పెద్దలు సంఘస్థుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వెంకట్ లాల్, వాక్యోపదేశకులు రమేష్, సంఘ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం ఏర్పాటు కోసం అనుమతి తీసుకోవాల్సిందే

**అశ్వరావుపేట, ఆగస్ట్ 27(విజయం న్యూస్):** అశ్వారావుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించ దలచినవారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ఎస్ఐ అరుణ తెలిపారు.



**కమిటీలు ఇలా:**

ఆయా విగ్రహాల దగ్గర ఏది జరిగిన పూర్తి బాధ్యత కమిటీ వారిదే, గ్రామ పంచాయతీ నుండి అనుమతి తీసుకోవాలి, సొంత స్థలాలలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే వాళ్ళు అట్టి స్థలానికి సంబందించిన యజమాని అనుమతి తప్పనిసరిగా పొందవలెను. విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ సంస్థ నుండి అనుమతులు తీసుకోవాలి, గ్రామాలలో వివిధ కూడళ్లు వద్ద మండపాలను ఏర్పాటు చేసుకుంటున్నామని పోలీసువారికి తప్పనిసరిగా తెలియజేయాలి అని చెప్పారు. సౌండ్ మైకులను ఏర్పాటు చేసుకోవడానికి పోలీసువారి అనుమతులు తప్పనిసరిగా తెలియజేయాలి. డీజే సౌండ్ సిస్టమ్ లకు అనుమతి లేదు. గణేశ ఉత్సవాలు అయ్యేవరకు దేముడు పాటలే పెట్టాలి. మట్టి విగ్రహాల కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. వీధికి నాలుగు ఐదు కాకూండా అ వీధికి ఒక్కటిగా పెట్టుకునేలా చూడాలి, గణేష్ మండపం దగ్గర రాత్రిపూట కమిటీ నెంబర్ ఎవరో ఒకరు తప్పనిసరిగా అక్కడ వుండాలి. అదేవిధంగా గణేష్ మండపాల ఏర్పాటు చేసే క్రమంలో రోడ్లు బ్లాక్ కావడం, ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలి. ఈ నేపథ్యంలో ముందస్తుగా ఆయా ప్రాంతాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసేవారు. పోలీస్ వారికి తగు సమాచారం అందించి వారి నుండి అనుమతులు పొందిన తరువాతనే మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసారు అన్ని అనుమతి పత్రాలను పోలీస్ స్టేషన్ నందు ఇచ్చి పోలీసుల అనుమతి తీసుకొని మీ కమిటీ పేరు నమోదు చేయించుకోవాలి అని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లకు, ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరుతున్నట్లు ఎస్ఐ అరుణ తెలిపారు.

## వైభవంగా నూతన పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర

### నేరుగా లబ్ధిదారుల వద్దకే చెక్కుల పంపిణీకి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే.

### ఎమ్మెల్యేకు బ్రమ్మ రధం పట్టిన ప్రజలు.

**తల్లాడ ఆగస్టు 27 విజయం న్యూస్:** తల్లాడ మండల పరిధి లోని పినపాక,మంగపురం, అంబేద్కర్ నగర్,రెడ్డిగూడెం, నారాయణ పురం, తల్లాడ,మల్లారం, బాలపేట, నరసింహరావు పేట,గోపాల పేట,



అన్నారుగూడెం,గ్రామాల్లో మంజూరు అయిన ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ కార్డులను, కార్పొరేట్ హాస్పటల్ లో వైద్యం చేయించుకొని అయినా ఖర్చుల బిల్లులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సిపారసు మేరకు ముఖ్య మంత్రి సహాయ నిదికి చేసుకోగ మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తల్లాడ మండలానికి చెందిన 94 మంది లబ్దిదారులకు 45,59,500 (నలబై ఐదు లక్షల యబ్యే తొమ్మిది వేల ఐదు వందల రూపాయల ) విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సండ్ర పంపిణీ చేశారు.తల్లాడ మండలానికి చెందిన నూతన పింఛన్లు మొత్తం 2422 మందికి మంజూరు కావడం జరిగింది.వీటిలో భాగంగా ఈరోజు 9 గ్రామాలు తిరిగి కళ్యాణ లక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ గ్రామానికి తిరిగి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ భారతదేశం లోనే 57 సంవత్సరాలకె పింఛన్ ను ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి సీఎం కె. సి. యర్ కు దక్కుతుంది అని అన్నారు. పింఛన్ మొట్ట మొదటిగా 75/- రూపాయలు గా ఏన్. టి. రామారావు ప్రవేశ పెట్టినారు. దానిని వై.యస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు 200 చేశారు.కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం 200 ఉన్న పింఛన్ ను పది రేట్లు 2016



/- చేసిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కె.సి.ఆర్ అన్నారు.

రైతన్నకు అండగా ఉంటూ రాష్టంలో గల 65 లక్షల మంది రైతు సోదరలకు రైతుబంధు ఇస్తున్న ప్రభుత్వము తెరాస ప్రభుత్వం అని కుంట భూమి ఉన్న రైతు మరణిస్తే పది రోజులు గడవక ముందే నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో ఐదు లక్షలు జమ చేస్తుంది తెలంగాణ ప్రభుత్వం అన్నారు.

వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, అంగవైకల్యాలు, తదితరులకు, ప్రతి నెల 2016/ 3016 రూపాయల ఆసరా పెన్షన్లు ఇస్తుంది తెలంగాణ ప్రభుత్వం అని వేల కోట్లతో రాష్ట్రములోని మిషన్ కాకతీయ ద్వారా చెరువులను ఆధునికరణం చేసి బుగర్భ జలాలను పెంచినది తెరాస ప్రభుత్వం అని ఇంటి ఇంటికి స్వచ్ఛ మైన మిషన్ భగీరద నిరును అందిస్తుంది తెలంగాణ ప్రభుత్వం అని ప్రతి పల్లెకు డంపింగ్ యార్డ్స్ లు నిర్మించినది. మరి అంతేకాకుండా మనిషి మరణించిన తర్వాత కూడ ఆత్మ గౌరవంతో ఉండాలని ప్రతి పల్లెలకు వైకుంఠ ధమాలను నిర్మంచిన ప్రభుత్వం రైతు అన్నకు 24 గంటల ఉచిత విధ్యుత్ ఇస్తున్న భారత దేశం లోనే ఏకేక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అని తెలియజేశారు.

ఇలాంటి తెలంగాణ ప్రభుత్వంలో పేద ప్రజలకు అండగా ఉన్నటువంటి ప్రభుత్వంను అందరించాలని. సంక్షేమం, మరియు వైద్య రంగానికే కృషి చేస్తున్న ఏకేక ప్రభుత్వం అని,పెరిగే చెట్టును నరకుంటే మన పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. పని చేసే ప్రభుత్వంకు మీ మాద్ధతు ఉండాలని కోరారు.ఇన్ని మంచి పనులు చేసిన ముఖ్య మంత్రికి మీరు ధన్యవాదములు తెలపలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యనమదల జోషిని పరామర్శించిన పోతినేని సుదర్శన్

**ఖమ్మం, ఆగస్టు 27(విజయంన్యూస్):** కొంత కాలంగా తీవ్ర అనా రోగ్యంతో బాధపడుతున్నసీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్ తండ్రి యనమదల జోషిను శనివారం ఖమ్మం నగరం లోటాస్ హాస్పిటల్ లో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పరామర్శించారు.

బోనకల్లు మండలం రావినూతలలో పార్టీ సానుభూతిపరులుగా జోష్ వున్నారు. గత కొంత కాలంగా అనా రోగ్యంతో హైదరాబాద్లో చికిత్స పొందుతున్నారు.ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. తోందరగా కోలుకోవాలని, పూర్తి ఆరోగ్యంతో రికవరీ కావాలని కోరారు. పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, లోటాస్ హాస్పిటల్ ఎండీ జె.వెంకన్న బాబు వున్నారు.





## ముంపు ప్రాంతాల్లో పడవ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

**అశ్వాపురం ఆగస్టు 27 (విజయం న్యూస్):** గోదావరి వరదలతో ముంపు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేసిన పడవ కార్మికులకు ప్రభుత్వం ఇస్తానని చెప్పిన వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ శనివారం కార్మికులతో కలిసి తాసిల్దార్ కార్యాలయంలో, ఆదివాశకుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అలెం కోటి మాట్లాడుతూ గత నెలలో సంభవించిన గోదావరి వరదల్లో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిష్టంలో పరివాక ప్రాంతాల్లో ఉన్న జాలర్లు కీలక పాత్ర పోషించారు. వారం రోజులపాటు రాత్రి పగలు తేడా లేకుండా ముంపు గ్రామాల నుండి ప్రజలను దాటవేశారు. అయితే ప్రభుత్వం వారికి ఇస్తామని చెప్పిన వేతనాలు నేటికీ ఇవ్వకపోవడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గోదావరిలో ప్రయాణం సాగించిన కార్మికులను నిర్లక్ష్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణం కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలను వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని అలెం కోటి డిమాండ్ చేశారు. అదేవిధంగా గోదావరి వరదల్లో నీటిముంపుకు గురి అయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాక్టించిన పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వెంటనే ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సుతారి వెంకన్న, బెక్కం తిరుమలరావు, చెల్లా కిరణ్ కుమార్, జక్కారావు, శివ, సాయి విగ్నేష్, ప్రసాద్, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**విలేకరుల సమావేశంలో ఏసీపీ రహమాన్**

**ఆరు బాగుల్లో 71 కిలోల గంజాయి పట్టివేత**

**గంజాయి విలువ సుమారు 10 లక్షలు**

**వైరా ఆగస్టు 27 (విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా పోలీస్ స్టేషన్ విలేకరుల సమావేశంలో ఏసీపీ రెహమాన్ మాట్లాడుతూ ఈరోజు ఎస్సై వీర ప్రసాద్ తన సిబ్బంది అయినా జలీల్ బ్లూ కార్ట్ కానిస్టేబుల్ బాల్య తో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ముగ్గురు అనుమానిత వ్యక్తులు ఆరు పెద్ద బ్యాగులు వేసుకొని కనబడడంతో వారిపై అనుమానం రావడం వల్ల ఆ బ్యాగులు పరిశీలించుటకు



వెళుతుండగా అది గమనించిన వారు పారిపోవుటకు ఎత్నించేస్తుండగా వారిని వెంబడించి పట్టుకొని ఆ బ్యాగులను పరిశీలన చేయగా ఏడు ప్యాకెట్ల గంజాయి సుమారు 71 కిలోలు ఉంటుందని ప్రస్తుతం ఆ గంజాయి విలువ 10 లక్షల 67000 గా తెలిపారు ఆ ముగ్గురు వ్యక్తులు అర్పిత్ కుమార్ అభిషేక్, పవన్ కుమార్ వీరు ఢిల్లీ వాసులని వారు ఈ గంజాయి వ్యాపారం చేస్తూ హైదరాబాద్ తరలించే సమయంలో వైరా బస్టాండ్లో వీరిని పట్టుకోవడం జరిగిందని వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ ఎస్ ఐ వీరప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**చంద్రుగొండ ఆగస్టు 27 ( విజయం న్యూస్):** మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో యువకులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా



ఏఎస్ ఐ కృష్ణారావు మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ అడిగినా చెప్పవద్దని, లోన్ యాప్ ల ద్వారా లోన్లు ఎవరు తీసుకోవద్దని, రికవరీ ఏజెంట్ల ద్వారా ప్రాణాలు దాకా తెచ్చుకోవద్దని, రికవరీ ఏజెంట్ల ద్వారా మిమ్మల్ని ఒత్తిడి చేసినా మాకు సమాచారం తెలుపగలరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కానిస్టేబుల్ శివ, హెూంగార్డు లాసర్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## విత్తన వినాయకుడి ప్రతిమలను పూజిద్దాం

- మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించడం పర్యావరణాన్ని కాపాడటమే
- ప్రతి ఒక్కరం మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం
- పిలుపునిచ్చిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ప్రచార దృశ్యాన్ని సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన మంత్రి పువ్వాడ అజయ్



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 27(విజయంన్యూస్):** ఈనెల 31న జరిగే వినాయక చవితి ఉత్సవానికి విత్తన గణపతిని ప్రతిష్టించి, పూజించుకుందామని, ప్రతి ఒక్కరు విత్తన గణపతులను పూజలు చేసి నేటి మొక్కలు..రేపటి మొక్కకు నాంధి పలకాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ వినాయక చవితికి విత్తన గణపతిని ప్రతిష్ఠించుకుందాం. నవరాత్రులు పూర్తయ్యాక దానిని ఇంటి పెరట్లో పాదుచేసి సంరక్షిద్దామని, చెట్టుగా ఎదిగిన గణపతిని ప్రతిరోజూ దర్శించుకుందామని ఆయన చల్లని నీడలో కాసేపు సేదదీరుదామని అన్నారు. ఇప్పుడు కావాల్సింది ఎత్తయిన విగ్రహం కాదు, విత్తయిన విగ్రహమని లోకానికి చాటి చెబుదామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, పచ్చదనం పెంపు నిత్యజీవితంలో భాగంకావాలని పేర్కొన్నారు. వినాయక చవితి సందర్భంగా విత్తన గణేశ ప్రతిమలను పూజించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వీడియో ప్రచార దృశ్యాన్ని మంత్రి సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. తెలంగాణకు హరితహారం, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా విత్తన గణేశ ప్రతిమలను పంపిణీ చేస్తామని అన్నారు. స్వచ్ఛమైన మట్టి, కొబ్బరినాచుతో ప్రతిమలను తయారు చేస్తునట్టు తెలిపారు. హరిత తెలంగాణ సాధనలో భాగంగా చింత, వేప మొక్కలను విరివిగా పెంచాలన్న సీఎం కేసీఆర్ ఆశయం మేరకు ఆ విత్తనాలతో మట్టి గణేశులను తయారుచేసి పంపిణీ చేస్తున్నట్టు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వెల్లడించారు. అలాగే పెద్ద సంఖ్యలో ఔషధ మొక్కల అవసరాన్ని గుర్తించి, వాటి విత్తనాలతో కూడా విత్తన గణపతుల తయారీ, పంపిణీ కొనసాగుతుందన్నారు. కాలుష్యం తద్వారా జరుగుతున్న పర్యావరణ నష్టాన్ని తగ్గించాలన్న తలంపుతో విత్తన గణపతుల పంపిణీకి చేస్తున్నామని ప్రతిఏటా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తామని చెప్పారు. ప్రజలు- భక్తులు వీలైనంత వరకు మట్టి ప్రతిమలను కొలిచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపు నిచ్చారు. తద్వారా వాటి తయారీదారులకు ఉపాధి, పర్యావరణహితం అనే రెండు లక్ష్యాలు నెరవేరుతాయని తెలిపారు. పచ్చదనం పెంపుతో పాటు, పర్యావరణ రక్షణకు వీలైనన్ని చర్యలు తీసుకోవటంలో ప్రతీ ఒక్కరూ తగిన అవగాహనతో వ్యవహరించాలని కోరారు.

## సోమవారం 29న బూర్గంపహాడ్ మండలం బంద్

**జేఏసీ బూర్గంపాడు మండలం**



**బూర్గంపహాడ్, ఆగస్టు 27(విజయం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 9వ రోజుకి చేరిన నిరవధిక రిలే నిరహార దీక్షలు. తెలంగాణలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో గ్రామాలన్నీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా గోదావరి వరద ముంపుకి అనునిత్యం గురవుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలి లేదా తెలంగాణలో గోదావరి పరివాహక ముంపు గ్రామాలకు మెరుగైన ప్యాకేజ్ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం సమగ్ర పరిహారం ఇవ్వాలని కోరుతూ దీక్షలు కొనసాగుతున్నాయి. 9వ రోజు దీక్షలో కుంజా వెంకటరమణ,ఎస్ కే సభ పర్వీన్,ఎస్కె సోనీ,ఎస్కె రహీమున్నీసా,తోకల సతీష్, గుండె సతీష్,గోనెల నరేంద్ర , తోకల వెంకన్న ,మల్లా సాయి, రేపాకుల సంతోష్,బొగ్గుల ప్రసాద్,శాంకూరి సతీష్ , శాంకుల్ సందీప్ ,బత్తుల ఇజ్రాయిల్,తోకల ఏడుకొండలు,కేసుపాక సీతారాంబాబు, ఎల్లంకి అప్పారావు,రాయల వెంకటేశ్వర్లు,పుమ్రరాజు సత్యనారాయణ, మర్ల వెంకటేశ్వర్లు,ఎస్కె బాబా దస్సీరామ్ రమాదేవి తదితరులు పెద్ద సంఖ్యలో మహిళలు పురుషులు దీక్షలో పాల్గొన్నారు. వీరికి జేఏసీ కన్వీనర్ కే వి రమణ పూలమాలలు అందించి దీక్ష ప్రారంభించారు. అనంతరం జేఏసీ కన్వీనర్ కేవీ రమణ మాట్లాడుతూ సోమవారము అనగా 29 ఆగస్టు తేదీన తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమం అనువార్య కారణాల రీత్యా వాయిదా పడినది కాబట్టి అదే రోజు బూర్గంపహాడ్ మండల బందుకు జేఏసీ పిలుపునిచ్చారు. బూర్గంపాడు మండలంలోని ముంపు గ్రామపంచాయతీలు సంపూర్ణ బంధును పాటించాలి అదేవిధంగా ముంపులో లేని గ్రామ పంచాయతీలన్నీ కూడా వీరికి మద్దతుగా సంపూర్ణ బందును పాటించి జేఏసీ చేపడుతున్న ఉద్యమానికి సహకారం అందించవలసిందిగా కోరనైనది ఈ సంపూర్ణ బూర్గం పహాడ్ మండల బందుకు వ్యాపారస్తులు హెూటల్లు కిరాణా దుకాణాలు ఆటో యూనియన్ వారు రైతులు వ్యవసాయ కూలీలు అసంఘటిత రంగ కూలీలు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతతో సహకరించి ఈ బంధు కార్యక్రమాన్ని జయప్రదం చేయుటలో భాగస్వాములు కావాలని కోరనైనది.

## యాచకులకు భోజన ప్యాకిట్లను అందజేసి ఆకలి కడుపును నింపిన రామకృష్ణ, షేక్ నయిామ్

**అశ్వాపురం ఆగస్టు 27 (విజయం న్యూస్):**



ప్రభుత్వ విప్ , పినపాక ఎమ్మెల్యే , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ,రేగా కాంతారావు వీరాభిమాని, దామోదర్ గౌడ్ జన్మదినం సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు నజీర్ షోను అధ్వర్యంలో, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ మరియు ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ నయిామ్ చేతుల మీదుగా మండలంలోని ప్రధాన రహదారి వెంట ఉండే యాచకులకు భోజన ప్యాకిట్లను అందజేయడం జరిగింది. ఇలా అన్నదానం చేయడం చాలా గొప్ప వరంగా భావించారు.మండలంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి రేగ యూత్ ద్వారా మేము ముందుంటామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు మామిడాల శివ, సహాయకార్యదర్శి మోదుగు వంశీ, ఇరుగు నాగారాజు, కాలవ సంసోన్, మేకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## రాయన్నపేటకు సత్వరమే మౌలిక సదుపాయాలు కల్పించాలి...

- రైల్వే స్టేషన్ రాయన్నపేటకు మౌలిక సదుపాయాలు కల్పించాలి.
- ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో జెడ్ పి టి సి పోశం నరసింహారావు కి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు.

**మణుగూరు ఆగస్టు 27 (విజయం న్యూస్):** మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆదివాసి గిరిజన గ్రామం రాయన్న పేట కు రహదారి విద్యుత్ సౌకర్యం లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని .గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిఎస్ డి నా సర్ పాషా ప్రభుత్వాన్ని కోరారు, ఈ మేరకు గ్రామస్థుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేగా కాంతారావుకి అందజేయమని కోరుతూ స్థానిక జడ్పిటిసి పోశం నరసింహారావు కి శనివారం నాడు ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆదివాసి గిరిజన రాయన్నపేట గ్రామంలో సుమారు 25 కుటుంబాల వరకు నివసిస్తున్నారని గ్రామానికి రహదారి సౌకర్యం విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు, గర్భిణీ స్త్రీలను ప్రసవం కోసం వైద్యశాలకు తీసుకెళ్లాం అన్న దారి లేక మంచాలపై తీసుకుని వెళ్లాల్సి వస్తోందని. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో చీకట్లోనే గ్రామస్తులు కాలం వెలదీస్తున్నారని .ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, మంగీలాల్ సంజీవరావు గ్రామస్తులు కుంజా దేవేందర్, కె రమేష్ ,కె పవన్, కే ఆనంద్, ఎం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పులి కృష్ణార్జునరావు పరామర్శించిన మదన్‌లాల్ ఏనుగు వెంకటేశ్వరావు

**వైరా ఆగస్టు 27 (విజయం న్యూస్):** వైరా ప్రజాపక్షం విలేకరి పులి కృష్ణార్జున రావు వైరల్ జ్వరం తో వైరా సాకేత్ కృష్ణ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్, ప్రజాపక్షం ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఏనుగు వెంకటేశ్వరావు టికే ప్రసన్న హాస్పిటల్ కి వెళ్ళి కృష్ణార్జునరావు పరామర్శించారు. అనంతరం డాక్టర్ సతీష్



కుమార్ తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని మదన్ లాల్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వరరావు, భూమాత కృష్ణమూర్తి ,చిలక కోటయ్య, నల్లబోలు వెంకటరెడ్డి, ముదిగొండ పుల్లయ్య, నల్లబోలు వెంకటరెడ్డి, ఆదూరి ప్రేమ్ కుమార్, కారుకొండ బోస్,ముల దుర్గాప్రసాద్, తోటకూర వీరబాబు, విలాసాగరం నరేష్ ,పసుపులేటి సురేష్, కొమ్ము సైదులు, విలాసాగరం చంద్రం ,చారి, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసు విచారణ

**ఏన్కూరు, ఆగస్టు 27(విజయం న్యూస్):** ఏన్కూరులో ఎస్సీ, ఎస్టీ కేసును శని వారం కల్లూరు ఏసిపి ఎన్.వెంకటేష్ విచారణ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. రికార్డులు పరిశీలించి, కేసుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం స్థానిక ప్రధాన సెంటర్ కు వచ్చిన ఏసీపీకి చిరువ్యాపారులు తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. ఎన్నో ఏళ్లగా చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, రోడ్డు వెడల్పుతో జీవనోపాధిని కోల్పోయామని, తమకు దారి చూపాలని చిరు వ్యాపారులు ఏసీపీని కోరారు. స్పందించిన ఏసిపి కలెక్టర్



ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని, ఎలాంటి గొడవలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి అని, నవరాత్రి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని ఏసిపి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.





# అభివృద్ధి ప్రదాత ఎంపీ నామ

- నామ చొరవతో పేదలకు భారీగా లబ్ధి
- కేసీఆర్‌కు వెన్నుదున్నుగా నిలవాలి
- తెలంగాణ దేశానికే ఆదర్శం.
- ఎంపీ నామ చొరవతో 49 మందికి రూ.22 లక్షల 55 వేల సీఎంఆర్ఎఫ్ సాయం
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం

**ఖమ్మం, ఆగస్టు 27(విజయంన్యూస్):** అనేక సంక్షేమ పథకాలతో పేద ప్రజలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు మనమంతా అన్ని విధాలా వెన్నుదన్నుగా నిలవాలని ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ ( డీసీసీబీ ) కూరాకుల నాగభూషణం అన్నారు. టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు చొరవతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 49 మందికి మంజూరైన రూ. 22 లక్షల 55 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్దిదారులకు కూరాకుల అందజేశారు. ఖమ్మం అసెంబ్లీ 12 చెక్కులు, కొత్తగూడెం అసెంబ్లీ పరిధిలో 14 మందికి, సత్తుపల్లి 22 మందికి, వైరా కు సంబంధించి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ సాయం అందజేశారు. ఈ సందర్భంగా కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. నామ ప్రత్యేక చొరవ, పేదల పట్ల ఆయనకున్న ప్రత్యేక అభిమానం వల్ల నేడు పార్టీలక తీతంగా పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంచుకుంటున్నామని తెలిపారు. నామ అవిరళ కృషి వల్లనే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వేలాది మంది ఆర్థికంగా లబ్దిపొందుతున్నారని చెప్పారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకించి, విభాగాన్ని ఏర్పాటు చేసి, పేదలకు కష్టకాలంలో ఆర్థిక భరోసా కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. ఇంతటి సాయం అందిస్తున్న ఎంపీ నామా నాగేశ్వరరావును, సీఎం కేసీఆర్ ను మనమంతా ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుని, కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని అభివృద్ధి కార్యక్రమాలు కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ పార్టీ చేయని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ తో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం కేసీఆర్ పేద వర్గాలకు కొండంత ఆసరాగా నిలుస్తున్నారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకోవడం వల్లనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ నేడు దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కుతుంబాక బసవనారాయణ, క్రిష్ణమూర్తి, కనకమేడల సత్యనారాయణ, టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, దిశ కమిటీ సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, చింతలచెర్వు లక్ష్మీ, నాయకులు దొడ్డేటి మాధవరావు, తన్నీరు రవికుమార్, వాకదాని కోటేశ్వరరావు, చావల నాగరాజు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, హరీష్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతులతో భోజనం అందించాలి : ఉన్నం రాజశేఖర్

**తిరుమలాయపాలెం, ఆగస్టు 27 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో సుబ్లేడు క్రాస్ రోడ్ వద్ద ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని సందర్శిం చిన తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ ,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు పేద విద్యార్థులు చదువుకుంటున్న విద్యాలయాల్లో విద్యార్థులు తింటున్న భోజనాలలో నాణ్యతను లేకుండా భోజనం పెడుతున్న పట్టించు కోకుండా జిల్లా అధికార యంత్రాంగం నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారు సుమారు గురు కులంలో 450 పైగా విద్యార్థులు



చదువుకుంటు ఉన్నారని బాత్రూమ్స్ నిర్మాణం సరైన ఇంజనీరుల పర్యవేక్షణలో నిర్మించి ఉంటే డ్రైనేజీ సమస్య సమస్యలు ఉండేవి కావని డైనింగ్ హాల్ కుక్కలకు నివాసంగా మారి దుర్వాసన తో కంపు కొడుతుందని విద్యార్థులు అవస్థలు పడుతున్నారు కనీసం ప్రహరీ గోడ లేదు చుట్టూ విషపురుగుల వల్ల ప్రమాదం పొంచి ఉందని నాణ్యతమైన భోజనం పెట్టకుండా విద్యార్థుల ప్రాణాలను తీసే ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తుందని తక్షణమే గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్, తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కార్మికులకు గాయాలు..

**మణుగూరు ఆగస్టు 27 (విజయం న్యూస్):** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సింగరేణి మెయిన్ చెక్ పోస్ట్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా గాయ పడ్డారు. ఈ ప్రమాద సంఘటనలో ఓసి-2 లో జనరల్ మజ్దూర్ గా పనిచేస్తున్న ఎండి గౌస్ కు



స్వల్ప గాయాలు కాగా, కాంట్రాక్ట్ కార్మికులు A ఆనంద్ ఓసి-2,జి హాతిరామ్ KCSP లకు తీవ్ర గాయాలయ్యాయి ఈ ఇరువురిని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ప్రాథమిక చికిత్స చేసి కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రికి తరలించారు కార్మిక సంఘాల నాయకులు వి ప్రభాకర్ రావు, ఎస్ డి నా సర్ పాషా, కోటా శ్రీనివాస్, కాపా శివాజీ ,వర్మ ,దీపక్, ఉపేందర్, మంగీలాల్,వీర్యా తదితరులు పరామర్శించారు, సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికులు ఇరువురికి మెరుగైన వైద్యం అందించాలని నాయకులు సింగరేణి యాజమాన్యం కోరారు.

చిరుద్యోగులు కనుక కార్పొరేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని వారు సింగరేణి యాజ మాన్యమే వారికి వైద్యం అందజేయాలని కోరారు,వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు బిటిపిస్ రైల్వే లైన్ నిర్మాణ పనుల రీత్యా ఓసి 2 రోడ్డులో జెన్కో యాజమాన్యం సంబంధిత కాంట్రాక్టర్‌లు పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టేలా సింగరేణి యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని ఇలాంటి ప్రమాదాలు పునరావతం కాకుండా చూడాలని నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

# మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి : జడ్పీటిసి పోశం నరసింహారావు

**మణుగూరు ఆగస్టు 28 (విజయం న్యూస్):** మణుగూరు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఉద్యోగం చేస్తున్న శీలం మధుసూదన్ రెడ్డి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో మణుగూరు జెడ్పీటిసి పోశం నరసింహారావు భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ సీఈ బిచ్చన్న శనివారం నాడు వంద పడకల ఆసుపత్రి వద్ద మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ సీఈ బిచ్చన్న కి మణుగూరు జడ్పీటిసి పోశం నరసింహారావు కోరినారు, మృతదేహాన్ని సందర్శించిన వారిలో టిఆర్ఎస్ పార్టీ మణుగూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్



సీనియర్ టిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభకు భారీగా బయలుదేరిన భాజపా శ్రేణులు

**కల్లూరు ఆగస్టు27 (విజయం న్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ 3వ ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభకు జిల్లా




అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పిలుపు మేరకు సత్తుపల్లి నియోజక వర్గ ఇంచార్జి నంబూరి రామలిగేశ్వరరావు, కల్లూ రు మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, లఆధ్వర్యంలో హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ లో జరిగే భారీ బహిరంగ సభకు మూడు బస్సుల లో తరలివెల్లిన నాయకులు,కార్యకర్తలు ఈకార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఈవూరి నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, కిసాన్ మో ర్చా మండల అధ్యక్షులు ఆనంగి నరసింహ రావు,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి అమ్మ నమంచి కృష్ణమోహన్, కల్లూరు మండల ఉపా ధ్యక్షులు చెన్ను వెంకటేశ్వరరావు,వేల్పుల యశోదరావు,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షు లు మాడుగుల చిన్నకృష్ణ, నియోజకవర్గం సోషల్ మీడియా కో-కన్వీనర్ రెడ్డి వినయ్, మండల ప్రధాన కార్యదర్శి గుండపూనేని అనిల్ నాయుడు,కార్యదర్శులు పుచ్చకాయల నాగేశ్వరావు,వడ్లమూడి శ్రీను,కామిశెట్టి రంగారావు, యల్లమందల పుల్లారావు, రెడ్డి బాబు, సుంకర ఉపేంద్ర, రెడ్డి లక్ష్మినారాయణ, వెంకటేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతుల రుణమాఫీ పట్ల విఫలమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**తిరుమలాయపాలెం, ఆగస్టు 27 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనం లో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, పాల్గొని ప్రసంగించారు రైతులకు ఇప్పటివరకు బ్యాంకులలో రైతు రుణమాఫీ రాక వడ్డీలు కట్టలేక రైతులు ఇబ్బందులు పడుతున్న రుణమాఫీ చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఇప్పటికి కొత్త రుణాలు మంజూరు చేయడం లేదని ఆరోపించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతు రుణమాఫీ చేయాలని కొత్తగా రైతులకు రుణాలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతు వ్యవసాయం చేసుకోవటానికి వ్యవసాయ యంత్రాల పరికరాలు ఇచ్చేదాంట్లో ప్రభుత్వం విఫలం చెందిందని యంత్రాలను సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్ అన్నారు పంటలన్నింటికీ గిట్టుబాటు ధర ఇవ్వాలని రైతు దగ్గర నుంచి సరుకు అమ్ముకున్న తర్వాత దళారులకు గిట్టుబాటు ధర వస్తుంది తప్ప నిజమైన రైతుకి మద్దతు ధర రావట్లేదని ఇప్పటికైనా రైతులని ఆదుకోవాలని పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, వేగనాటి వెంకట్రావు, దొండేటి నిర్మల్ రావు, మద్దినేని శ్రీనివాస్, ఇప్పల నవీన్ కుమార్, స్వామి, వెంకటేష్, రేపాకుల వెంకన్న, సుధాకర్, గోపూజి రవి, కోడి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపాలి



**చంద్రుగొండ ఆగస్టు 27 (విజయం న్యూస్):** ప్రతిరోజు పిల్లలను బడికి పంపాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని జిల్లాపరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్ అన్నారు. శనివారం తిప్పనపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల, సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు డ్రెస్, కటింగ్, ప్రవర్తన విషయంలో తల్లిదండ్రుల బాధ్యత తీసుకోవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వీరిని తీర్చిదిద్దడం లో ఉపాధ్యాయులు తో పాటు, తల్లిదండ్రులు సమాన బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు ను ఆయన పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సమావేశంలో ఎస్ఎంసి చైర్మన్ దావూద్ మియా, హెచ్ఎం సుజాత, ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, ఉప సర్పంచ్ ధరావత్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## టి.టి.డబ్ల్యూ.ఆర్ జె.సి జూనియర్ కళాశాల

# స్పాట్ కౌన్సిలింగ్ కొరకు ఆహ్వానం

**టి.టి.డబ్ల్యూ.ఆర్ జె.సి కృష్ణ సాగర్ కళాశాలలో మొదటి సంవత్సరం మిగిలిన సీట్ల కొరకు స్పాట్ కౌన్సిలింగ్**

**బూర్గంపహాడ్,ఆగస్టు 27(విజయం న్యూస్):** టి.టి.డబ్ల్యూ.ఆర్.జె.సి (బాయ్స్) కృష్ణసాగర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో మిగిలిపోయిన సీట్ల కొరకు 29వ తారీకు సోమవారం నాడు వైటిసి బిల్డింగ్ నందు స్పాట్ కౌన్సిలింగ్ కలదు కావున సీట్లు కావాల్సిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ రెండు, జతల జిరాక్స్ కాపీలు 4 పాస్ ఫోటోలతో 10 గంటలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ టి. హరి సింగ్ ఓ ప్రకటనలో తెలియజేశారు.




# టిఆర్ఎస్ పార్టీని అంతమొందించడానికే ప్రజా సంగ్రామ యాత్ర : కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, ఆగస్టు 27 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు క్రాస్ రోడ్డు వద్ద నుండి హనుమకొండ లో జరిగే బిజెపి ప్రజాసంఘామయాత్ర ముగింపు బహిరంగ సభకు బస్సులలో భారీగా బయలుదేరిన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర (వరంగల్) హనుమకొండ లో జరిగే ముగింపు సభకు ఖమ్మం జిల్లా నుండి సుమారు పదివేల మంది బయలుదేరగా పాలేరు నియోజకవర్గం నుంచి వెయ్యి మందికి పైగా బస్సుల్లో తరలి వస్తున్నారని తిరుమలాయపాలెం మండలం మాధురిపురం వద్ద జెండా ఊపి బస్సులను ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం ప్రజా సంగ్రామ యాత్రను బండి సంజయ్ చేపట్టినందున ప్రజా సంగ్రామ యాత్ర ప్రజలకు భరోసా కల్పించిందన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన నీళ్లు, నిధులు, నియామకాల పక్కనపెట్టి కుటుంబ పాలన కొనసాగుతుందని టిఆర్ఎస్ పార్టీని అంతమొందించడానికి ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టడం జరిగిందని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు

# అత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలి

## - ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు

**తిరుమలాయపాలెం, ఆగస్టు 27 (విజయం న్యూస్):** 28 న మండల పరిధిలోని పోలీస్ కానిస్టేబుల్ పరిక్షకు హాజరయే అభ్యర్థులు అత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని విద్యార్థి నేత గుగులోత్ సురేష్, మండల రిటైర్మెంట్ పోలీస్ అధికారీ ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, అన్నారు అభ్యర్థులు పరిక్ష కేంద్రంలో అత్మవిశ్వాసంతో ఉండాలని,నెగిటివ్ విధానం ఉన్నందున అభ్యర్థులు ఎలాంటి పోరపాట్లు చేయకుండా చూసుకోనీ సమయాపాలనను సద్వినియోగం చేసుకోవాలని,సరైన



సమయంలో పరిక్ష కేంద్రానికి చేరుకోవాలనీ,బోర్డు సూచించిన నిబంధనలు అందరూ చదివి తప్పకుండా పాటీంచాలనీ, మండలంలోనీ అభ్యర్థులు అందరు పరీక్ష కేంద్రానికి హాజరై ఎక్కువ ఉద్యోగాలు సాధించి గ్రామానికీ, మండలానికి మంచి గుర్తింపు తెవాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నాగ, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

## - ఎస్సై శాఖమూరి వీరప్రసాద్

**వైరా ఆగస్టు 27 (విజయం న్యూస్):** వైరా మండలంలోని ప్రజలు వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై వీరప్రసాద్ ఆకాంక్షించారు. మండలంలో కీలకమైన పందిళ్ళు మండపాలు ఏర్పాటు కోసం పోలీస్ స్టేషన్ లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు. ఈనెల 31 నా వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండల పరిధిలో అన్ని గ్రామాల ప్రజలు వినాయక చవితి ఏర్పాటు చేసేవారు కమిటీ సభ్యులుగ ఏర్పడి స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతులు పొందాలని ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా విగ్రహాలు ఏర్పాటు దారులు అధికారులు నిర్దేశించిన నిబంధనల మేరకు నడుచుకొని వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఆయన



సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే మండపాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహ ప్రతిష్ట నాటినుండి ఎన్ని రోజుల పాటు పూజలు జరుపుతున్నారు. నిమజ్జనం కార్యక్రమం ఎప్పుడు. ఎక్కడ నిర్వహిస్తారో. పలు అంశాలు పోలీసులు వారికి తెలియజేయాలని ఎస్ఐ కోరారు.

మండల పరిధిలోని గ్రామాల ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విగ్రహాలు ఏర్పాటు చేస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.